RNI No - APTEL/2022/81596

జనోదయ

కరీంనగర్ బుధవారం 20.05.2026 సంపుటి : 03 సంచిక : 161 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Wednesday 20.05.2026 Volume: 03 Issue 161 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM
Journalists Sankshema Sangam
TELANGANA ANDHRAPRADESH TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

వైభవ్ ఊచకోత

బలైన లక్నో..
పంజాబ్‌ను కిందకు
నెట్టేసిన రాజస్థాన్

చావోరేవో పోరులో వైభవ్ సూర్యవంశీ(93) ఊచకోతకు లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు బలయ్యారు. వైభవ్ విధ్వంసంతో ప్లే ఆఫ్స్ చివరి బెర్తుపై కన్నేసిన రాజస్థాన్ రాయల్స్‌కు కీలకమైన రెండు పాయింట్లు వచ్చాయి.

6

రేవంత్ కొత్త ఆలోచన



యాదాద్రిలో తెలంగాణ కేబినెట్ భేటీ..

తెలంగాణ రాజకీయాలు, పాలనా నిర్ణయాల్లో ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గ (కేబినెట్) సమావేశం నిర్వహణ అత్యంత ఆసక్తికరంగా మారింది. తెలంగాణ కేబినెట్ సమావేశాన్ని 21వ తేదీ నుంచి 23వ తేదీకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

హైదరాబాద్, మే 19 : తెలంగాణ రాజకీయాలు, పాలనా నిర్ణయాల్లో ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గ (కేబినెట్) సమావేశం నిర్వహణ అత్యంత ఆసక్తికరంగా మారింది. తెలంగాణ కేబినెట్ సమావేశాన్ని 21వ తేదీ నుంచి 23వ తేదీకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 21వ తేదీన సరస్వతి అంత్య పుష్కరాలు ఉన్న నేపథ్యంలో 21నుంచి 23కు మార్చింది. 23న యాదగిరిగుట్టలో కేబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే, 23న యాదగిరిగుట్టలో వేద పాఠశాలను సీఎం ప్రారంభించనున్నారు. సీఎం నిర్ణయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేబినెట్ భేటీని కేవలం వాయిదా వేయడమే కాకుండా.. ఈ నెల 23వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట (యాదాద్రి) లో కేబినెట్ సమావేశాన్ని నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రాజధాని హైదరాబాద్‌లోని సచివాలయానికే పరిమితం కాకుండా, ప్రజలకు, పుణ్యక్షేత్రాలకు దగ్గరగా పాలనను తీసుకెళ్లాలనే ఆలోచనలో భాగంగానే ఈ వ్యూహాన్ని రచించినట్లు సమాచారం. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్న ఈ పవిత్ర క్షేత్రంలో కేబినెట్ భేటీ నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక, రాజకీయ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లవచ్చని సీఎం భావిస్తున్నారు.

ప్రజావాణి పేరుకేనా..?

5లో..

ప్రభుత్వ ఉద్యోగాలకు.. వయో పరిమితి పెంపు

జనరల్ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 34 నుంచి 44 ఏళ్లకు పెంచిన సర్కారు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 49 ఏళ్లు..

దివ్యాంగులకు 54 ఏళ్లు

ఏడాది పాటు జరిగే నియామకాలకు ఈ పెంపు వర్తింపు

హైదరాబాద్, మే 19: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం కాస్త ఊరట కల్పించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాల కోసం ఉన్న గరిష్ఠ వయోపరిమితిని పదేళ్లు పెంచింది. గతంలో పెంచిన వయో పరిమితి గడువు ఈ ఏడాది ఫిబ్ర వరిలో ముగిసిన నేపథ్యంలో... తాజాగా మళ్లీ పెంచుతూ మంగళ వారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏడాది పాటు ప్రభుత్వం చేపట్టే ప్రత్యక్ష నియామకాలకు ఈ పెంపు వర్తిస్తుందని తెలిపింది. దీని ప్రకా రం జనరల్ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 34 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెరుగుతుంది. 'తెలంగాణ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్' లోని 12వ నిబంధన ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 5 ఏళ్లు, దివ్యాంగులకు పదేళ్లు వయోపరిమితి సడలింపు ఉంటుంది. ఈ మేరకు ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 49 ఏళ్లు, దివ్యాంగులకు 54 ఏళ్లు గరిష్ఠ వయో పరిమితి వర్తిస్తుంది. పోలీసు, ఎక్సైజ్, అగ్నిమాపక, జైళ్లు, అటవీ శాఖ తదితర యూనిఫాం సర్వీసుల్లోని ఉద్యోగాలకు ఈ వయోపరిమితి పెంపు వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం 2024 ఫిబ్రవరి 8న వయోపరిమితిని పెంచింది. ఆ గడువు ఈ ఏడాది ఫిబ్రవరిలో ముగిసింది. ఇటీవల శాసనసభ, మండలి విప్‌లు సీఎం రేవంత్‌ను కలిసి ఉద్యోగాలకు వయో పరిమితిని పెంచాలని కోరారు. ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్ కూడా డిప్యూటీ సీఎం భట్టిని కలిసి ఇదే విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంది.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
JOURNALISTS SANKSHEMA SANGAM
Journalists Sankshema Sangam
TELANGANA ANDHRAPRADESH TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

పబ్లిక్ ప్లేసుల నుంచి వీధి కుక్కలను తరలించాల్సిందే

సుప్రీంకోర్టు స్పష్టం

వీధి కుక్కలను పబ్లిక్ ప్లేసెస్ నుంచి తొలగించాల్సిందే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయంలో గతంలో జారీ చేసిన మార్గదర్శకాలను సవరించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై నవంబర్ 2025లో వెల్లడించిన తీర్పులో మార్పులు చేయబోమని సోమవారం సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ఎన్వీ అంజారియా, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం తాజాగా ఈ అంశంపై కీలక నిర్ణయం తీసుకుంది. వీధి కుక్కల నియంత్రణ విషయంలో గత ఏడాది జారీ చేసిన మార్గదర్శకాలను సవరించాలంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు.. నాటి మార్గదర్శకాలను సవరించలేమని తేల్చిచెప్పింది. అంతే కాదు.. అప్పటి మార్గదర్శకాలు సరిగ్గా అమలు చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వాలపై అసంతృప్తి వ్యక్తం చేసింది. గత ఏడాది వెల్లడించిన సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. జంతు సంరక్షణ విషయంలో యానిమల్ వెల్ఫేర్ బోర్డు సూచించిన మార్గదర్శకాలను అమలు చేయాలి. హాస్పిటల్స్, స్కూల్స్, కాలేజీలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రదేశాల నుంచి వీధి కుక్కలను తరలించాలి. సమీప ప్రాంతాల్లో వీధి కుక్కలు ఉండకుండా చూడాలి. ప్రమాదకరమైన లేదా జబ్బు పడిన కుక్కలను చంపేందుకు కూడా కోర్టు అంగీకరించింది. అవసరమైతే అలాంటి కుక్కల్ని కారుణ్య మరణం కింద చంపొచ్చని సూచించింది. వీధి కుక్కల సంతానాన్ని నియంత్రించాలి. అలాగే, వ్యాక్సినేషన్ నిర్వహించాలి. ఇదే సమయంలో వాటికి అవసరమైన షెల్టర్ సదుపాయాన్ని ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలి. ప్రతి నగరంలో వీధికుక్కలకు సంబంధించి స్టెరిలైజేషన్, వ్యాక్సిన్ సెంటర్లు, షెల్టర్లు తప్పనిసరిగా ఉండాలి.

యాంటీ రేబిస్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలి. వీధి కుక్కలతోపాటు ఇతర పశువుల కోసం గోశాలలు కూడా ఏర్పాటు చేయాలి. వీధి కుక్కల సంఖ్య పెరగకుండా చూడాలి. వీటి అమలులో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైతే చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని కూడా కోర్టు హెచ్చరించింది. వీధి కుక్కలు.. పిల్లలు, వృద్ధులపై దాడులు చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోలేమని కోర్టు అభిప్రాయపడింది.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజ్ సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110
జనోదయ
వాస్తవం
మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy
రేవంత్‌కు వేమూరి దప్పు

రూ.1.80 కోట్లతో నూతన డి.ఐ పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

జనోదయ : గోదావరిఖని

రామగుండం నగర ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో రామగుండం బి పవర్ హౌస్ నుండి మజీద్ టర్నింగ్ వరకు ఉన్న పాత 500 ఎంఎం పైప్‌లైన్‌ను తొలగించి, దాని స్థానంలో నూతన 500 ఎంఎం డయా డి. ఐ (డక్టైల్ ఐరన్) పైప్‌లైన్ ఏర్పాటు చేయడానికి రూ.1 కోటి 80 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొని పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అంశమని తెలిపారు. నగరంలో పాతబడిన పైప్‌లైన్ల కారణంగా తలెత్తుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని, దశలవారీగా మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కొత్త డి.ఐ పైప్‌లైన్ ఏర్పాటు పూర్తయిన తర్వాత నీటి సరఫరా మరింత మెరుగుపడి, లీకేజీలు తగ్గడంతో పాటు ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా తాగునీరు అందుబాటులోకి వస్తుందని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ, నగర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

చెన్నూర్ ఆర్టీసీ కండక్టర్‌తో ప్రయాణికుల వాగ్వాదం

జనోదయ : చెన్నూర్

చెన్నూర్ ఆర్టీసీ బస్టాండ్ లో మహిళా కండక్టర్ తో ప్రయాణికురాలి తో పాటు ఆమె బంధువులు వాగ్వాదానికి దిగారు. కండక్టర్ వృత్తికే ద్రోహం చేశావంటూ ప్రయాణికురాలు, బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెన్నూరుకు చెందిన మహిళ మంచిర్యాలకు పిల్లలతో వెళ్లి, పని పూర్తిచేసుకుని తిరిగి చెన్నూరుకు వచ్చేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కింది. అయితే, మహిళా కండక్టర్ 'ఇంతమంది పిల్లలతో బస్సు ఎక్కితే ఎలా' అంటూ ప్రయాణికురాలిని కిందకి దింపేశారు. దీంతో ఏం చేయాలో తోచక మంచిర్యాల నుంచి వేరే బస్సులో చెన్నూరుకు చేరుకున్న తర్వాత, బంధువులు మహిళా కండక్టర్ తో వాగ్వాదానికి దిగారు.

శ్రీ రంగనాథ స్వామి దేవాలయ చైర్మన్‌గా శకుంతల సుధాకర్

మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశాలతో ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

జనోదయ : వరంగల్ ప్రతినిధి

కాశీబుగ్గలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయ నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం ఉదయం ఆలయంలో ఘనంగా జరిగింది. తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశాల మేరకు, దేవాదాయ ఉప కమీషనర్ రాముల సునీత ఉత్తర్వుల ప్రకారం దేవాలయ ఈఓ ఎన్. వెంకట్రావ్, దేవాదాయ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ నూతన ధర్మకర్తలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ధర్మకర్తలుగా గోషికొండ శకుంతల సుధాకర్, నీలం అరుణ శ్రీనివాస్, పల్లకొండ రాజమణి రమేష్, మెడికుర్తి లోకేష్, పిట్టల కోటి, ఆలయ పురోహితుడు ఆరుట్ల కృష్ణమచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ధర్మకర్తలందరూ ఏకగ్రీవంగా గోషికొండ శకుంతల సుధాకర్‌ను ఆలయ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. నూతన చైర్మన్ శకుంతల సుధాకర్ మాట్లాడుతూ.. తనను చైర్మన్‌గా గుర్తించి అవకాశం కల్పించిన మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కొండా అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు, దేవాదాయ శాఖ అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

జనోదయ : రామగుండం

పాలకుర్తి మండలం బయ్యారం గ్రామంలో బావిలో పని చేస్తున్న వారిపై ప్రమాదవశాత్తు మట్టి కుప్పలు పడిపోయి ఇద్దరు కూలీలు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న రామగుండం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని వారికీ అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

పర్వతగిరిలో 59 మంది లబ్ధిదారులకు అందజేత
ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వ భరోసా
ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

జనోదయ : వరంగల్ ప్రతినిధి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 59 మంది లబ్ధిదారులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలుగుతోందని, ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఐకేపీ సెంటర్‌లో రైతు మృతి

రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

అలంకానిపేటలో గుండెపోటుతో రైతు వెంకటేశ్వర్లు మృతి

రైతు సంఘాల నేతల ఆగ్రహం

జనోదయ : వరంగల్ ప్రతినిధి

నెక్కొండ మండలం అలంకానిపేటకు చెందిన రైతు గాజుల వెంకటేశ్వర్లు ఐకేపీ సెంటర్‌లో ఈ నెల 17న గుండెపోటుతో మృతిచెందాడు. మృతుని కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని అఖిలభారత రైతు కూలీ సంఘం, తెలంగాణ రైతు సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాయకులు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటేశ్వర్లు 4 ఎకరాలు ఉండగా 3 ఎకరాల్లో వరి పండించాడని, 15 రోజుల క్రితం ధాన్యం ఐకేపీ సెంటర్‌కు తరలించినా కొనుగోలు కాలేదని తెలిపారు. రోజూ ఉదయం నుండి సాయంత్రం వరకు కుప్పల వద్దే ఉండేవాడని, అకాల వర్షాలకు ధాన్యం తడుస్తుందని దిగులు చెందాడని, అదే మనోవేదనతో 17న సెంటర్‌లోనే కుప్పకూలాడని కుటుంబ సభ్యులు తెలిపారు. వేసవి తీవ్రతతో నెల రోజుల ముందే ధాన్యం సెంటర్‌కు వచ్చినా ఐకేపీ సొసైటీ, జిల్లా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని నేతలు మండిపడ్డారు. గన్ని సంచులు ఇవ్వకపోవడం, లారీలు రాకపోవడం, కాంటాలో అవినీతి, లంచాలతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బీమాను 59 ఏళ్లకే పరిమితం చేసిందని, రాజకీయ నాయకులకు పదవులకు వయసు లేదు కానీ రైతు బీమాకు మాత్రం పరిమితి ఏంటని ఎద్దేవా చేశారు. వెంటనే వయోపరిమితి ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వెంకటేశ్వర్లు భార్య నాగలక్ష్మి, కుమారులు వేణు, వినయ్‌లను ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, గాజుల వెంకటయ్య, ఊరటి హంసల్ రెడ్డి తదితరులు పరామర్శించారు.

అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద

రూ.21.49 లక్షల విలువైన నకిలీ విత్తనాల పట్టివేత

జనోదయ : చెన్నూర్

మహారాష్ట్ర నుంచి తెలంగాణకు అక్రమ రవాణా నలుగురిపై కేసు నమోదు.. లారీ, 30.7 టన్నుల విత్తనాలు స్వాధీనం మీడియాకు వివరాలు వెల్లడించిన జైపూర్ ఏసీపీ ఏ. వెంకటేశ్వర్లు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించి నిలువునా ముంచేందుకు యత్నిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును కోటపల్లి పోలీసులు రట్టు చేశారు. సరైన అనుమతులు, బిల్లులు లేకుండా మహారాష్ట్ర నుంచి లారీలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 30,700 కిలోల (30.7 టన్నులు) వరి విత్తనాలను రాపన్‌పల్లి అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ.21,49,000 ఉంటుందని జైపూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏసీపీ ఏ. వెంకటేశ్వర్లు వెల్లడించారు. మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన ఈ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వివరించారు.తనిఖీల్లో దొరికిపోయిన లారీ..కోటపల్లి మండల వ్యవసాయ అధికారి ఏఓ సాయి కృష్ణ రెడ్డి ఇచ్చిన ముందస్తు సమాచారం, ఫిర్యాదు మేరకు కోటపల్లి ఎస్సై ఆధ్వర్యంలో రాపన్‌పల్లి చెక్‌పోస్ట్ వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని సిరోంచా ప్రాంతం నుండి తెలంగాణలోని మనకొండూర్ వైపు వెళ్తున్న యూ-29 బీ-6555 నంబర్ గల లారీని ఆపి తనిఖీ చేశారు.లారీలో లోడ్ చేసి ఉన్న భారీ వరి విత్తనాల బస్తాలకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు, అధికారిక లేబుల్స్, ధృవీకరణ పత్రాలు సర్టిఫికెట్లు, బిల్లులు లేవని గుర్తించారు. విత్తనాల ప్యాకింగ్ కూడా చట్టబద్ధంగా లేకపోవడంతో, వాటిని సీడ్స్ యాక్ట్-1966, సీడ్ కంట్రోల్ ఆర్డర్-1983 నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నట్లు నిర్ధారించి సీజ్ చేశారు. విత్తనాల నాణ్యతను పరిశీలించేందుకు నమూనాలను శాంపిల్స్ హైదరాబాద్‌లోని ప్రభుత్వ అనుమతి పొందిన డీఎన్ఏ ఎఫ్‌పీడ టీసీఎం ల్యాబ్ కు పంపినట్లు ఏసీపీ తెలిపారు.నలుగురిపై క్రిమినల్ కేసులుఈ అక్రమ రవాణా ఉదంతంలో నిబంధనలు ఉల్లంఘించిన క్రింది నలుగురు వ్యక్తులపై కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ పేర్కొన్నారు: 1. కట్ల భద్రయ్య -- లారీ డ్రైవర్ 2. నిమ్మటి సతీష్-- సీడ్ ఆర్గనైజర్ 3. జీఎన్‌వీ రామకృష్ణ-- మేనేజింగ్ డైరెక్టర్, సోనం సీడ్ టెక్నాలజీస్ ప్రైవేట్ మిటెడ్ 4. పోలవేని రాజేష్ -- లారీ యజమాని లాభార్జనే ధ్యేయంగా నకిలీ, అనుమతులు లేని విత్తనాలను రైతులకు విక్రయించి మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవు. ఇలాంటి విత్తనాల వల్ల పంటలు పండక రైతులు తీవ్ర ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయి, చివరకు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉంది. కాబట్టి రైతులు విత్తనాలు కొనేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల వద్ద, ధృవీకరించబడిన సర్టిఫైడ్ విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి, తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలి." అని ఏసీపీ ఏ. వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు.ఈ పత్రికా సమావేశంలో ఏసీపీతో పాటు చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ కృష్ణ , కోటపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి ఏఓ సాయి కృష్ణరెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బెట్టింగ్ పై పోలీసుల ఉక్కు పాదం

ఐపీఎల్ బెట్టింగ్ స్తావరంపై దాడి 17 మంది నిర్వాహకులు అరెస్ట్

134000 రూపాయలునగదు స్వాధీనం

వరుస దాడులతో నిర్వాహకులలో కలకలం

జనోదయ : డి. హీరేహాళ్ (బొమ్మనహాల్) మే 19

జిల్లాలో అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఐపీఎల్ మ్యాచ్‌లు, క్రికెట్ పోటీలు మరియు ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా నిర్వహిస్తున్న బెట్టింగ్ వ్యవహారాలపై వరుస దాడులు చేపడుతున్నారు. ఈ దాడుల్లో పలువురిని అదుపులోకి తీసుకొని మొబైల్ ఫోన్లు,నగదు మరియు ఇతర పరికరాలను స్వాధీనం చేసుకుంటున్నారు ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ జగదీష్, కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు ఆదేశాల మేరకు ఐపీఎల్ బెట్టింగ్ పై పోలీసులు వరుస దాడులు నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా మంగళవారం నాడు రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో బొమ్మనల్ మండలంలోని దర్గావన్నూరు గ్రామంలో ఐపీఎల్ బెట్టింగ్ పై దాడులు నిర్వహించడం జరిగినది.ఇందులో భాగంగా దర్గావన్నూరు గ్రామ పరిసర ప్రాంతాలలో కొంతమంది ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు ఖచ్చితమైన సమాచారాన్ని ఎస్సై నబీ రసూల్ అందుకోవడం జరిగినది వెంటనే ఈ విషయాన్ని రూరల్ సీఐ వెంకటరమణకు తెలియజేయగా హుటాహుటిన సిఐ వెంకటరమణ బొమ్మనహాల్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు ఆ వెంటనే సిబ్బందితో కలిసి ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ప్రాంతానికి చేరుకోన్నారు అక్కడ కొంతమంది ఒకచోట గుమిగూడి ఐపీఎల్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గమనించారు వెంటనే అక్కడ బెట్టింగ్ ఆడుతున్న 17 మందిని పట్టుకోవడం జరిగినది అనంతరం వారి వద్ద ఉన్న బెట్టింగ్ సొమ్ము సుమారు 134000 నగదు 17 సెల్ఫోన్లను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగినది అనంతరం బెట్టింగ్ ఆడుతున్న 17 మంది పై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ మాట్లాడుతూ...యువతను తప్పుదారి పట్టిస్తున్న బెట్టింగ్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక బృందాలతో గూఢచారి నిఘా కొనసాగుతోందని తెలిపారు. అక్రమ బెట్టింగ్ సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం Regd.No. 914/2015
JSS Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

ఆత్మకూరు శివారులో పేకాట స్థావరంపై 'టాస్క్‌ఫోర్స్ దాడి'

9 మంది అరెస్ట్ రూ.73,860 నగదు, 8 బైక్‌లు, 9 ఫోన్లు సీజ్ – ఇద్దరు పరారీ

జనోదయ : వరంగల్

హనుమకొండ జిల్లా ఆత్మకూరు శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం ఆత్మకూరు పీఎస్ పరిధిలో దాడి చేసింది. ఈ దాడిలో రూ.73,860 నగదు, 9 మొబైల్ ఫోన్లు (8 స్మార్ట్, 1 కీప్యాడ్), 8 ద్విచక్ర వాహనాలు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయిన వారి వివరాలు: 1. గజ్జెల కరుణాకర్, 44, దుర్గంపేట 2. బోర సురేందర్, 42, రేగొండ 3. చల్ల సందీప్, 35, గోపాల్‌పూర్, హనుమకొండ 4. ఉకంటి కర్ణాకర్ రెడ్డి, 41, గూడెపహాడ్ 5. కొమ్మల ప్రభాకర్, 45, ఆత్మకూరు.6. బూర సారంగపాణి, 65, ఆత్మకూరు 7. గుండెబోయిన మధు, 35, ఆత్మకూరు.8. గుండెబోయిన శ్యామ్, 39, ఆత్మకూరు 9. జంగ రవి, 56, ఆత్మకూరు పరారీలో ఉన్నవారు: 1. చందనాల సునీల్, మంథారిపేట 2. సాధు మలయ్య, ఊరుగొండ. స్వాధీనం చేసుకున్న సొత్తు, నిందితులను ఆత్మకూరు పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ. మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ జి. బాబు లాల్, ఆర్ఎస్ఐ ఓ. భాను ప్రకాష్, ఎస్ఐ బి. ఉప్పలయ్య, టాస్క్‌ఫోర్స్ బృందం తెలిపారు.

యువత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

41 వ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఘన నివాళి

జనోదయ : ఇల్లంతకుంట

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వర్ధంతి సందర్భంగా ఇల్లంత కుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో.ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యం లో ఆయనకు ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నెరం నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వెట్టి చాకిరి,అన్యాయం అంటరాని తనానికి వ్యతి రేకంగా పోరాడిన సుందరయ్య ఆ భావ జాలం తొని కమ్యూనిస్టు పార్టీలో చేరి దక్షిణ భారత దేశంలోని కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి న మొదటి వ్యక్తి అని కొనియాడారు.తనకున్న ఆస్తులను భూమి లేని నిరుపేద దళితులకు పంచిన గొప్ప త్యాగమూర్తి సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన స్ఫూర్తి తో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిల్లు నిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు రాజి రెడ్డి తిరుపతి భారతి మల్లా రెడ్డి మల్లయ్య లక్ష్మి రాజు శ్రీనివాస్ లక్ష్మి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి నది అంత్య పుష్కరాల సందర్భంగా ట్రాఫిక్ ఏర్పాట్లపై మంచిర్యాల డీసీపీ క్షేత్రస్థాయి సందర్శన

జనోదయ : చెన్నూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి నది అంత్య పుష్కరాల నేపథ్యంలో భక్తుల రాకపోకలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ రోజు మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు మరియు ఇతర పోలీస్ అధికారులతో కలిసి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలు, ప్రధాన రహదారులు, వంతెనలను సందర్శించి పరిశీలించారు.ఈ పుష్కరాలు మే 21వ తేదీ ఉదయం నుండి 12 రోజుల పాటు కాళేశ్వరం సరస్వతి నది తీరంలో జరగనున్నాయి.ఈ సందర్భంగా రామగుండం, పెద్దపల్లి,ఆదిలాబాద్, నిర్మల్,ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి జైపూర్, భీమారం,చెన్నూర్ మార్గాల మీదుగా భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.భక్తుల రాకపోకలు సజావుగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,భద్రతా చర్యలు మరియు అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై అధికారులతో చర్చించారు. పుష్కరాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు డీసీపీ ఆదేశాలు జారీ చేశారు.డీసీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, కోటపల్లి ఎస్సై రాజశేఖర్,భీమారం ఎస్సై రాజేందర్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడిగా గంప చంద్ర మోహన్ ఏకగ్రీవ ఎన్నిక

జనోదయ : గ్రేటర్ హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా గంప చంద్ర మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కాచిగూడలోని మహాసభ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆకుల నర్సింగ్రావు, సహాయ ఎన్నికల అధికారి రఘునాథ్ ఆయన ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. నామినేషన్ల గడువు ముగిసే సమయానికి గంప చంద్ర మోహన్ ఒక్కరే అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయడంతో ఆయనతో పాటు 49 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించారు. వీరు 2026--2029 వరకు మూడేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు.ఈ సందర్భంగా మహాసభ సభ్యులు, వివిధ జిల్లాల ప్రతినిధులు గంప చంద్ర మోహన్‌కు ఘన అభినందనలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడిగా గతంలో రెండుసార్లు సేవలందించిన ఆయనకు సమాజంలో విశేష ఆదరణ ఉందని పేర్కొన్నారు.అలాగే ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు తన పదవీకాలంలో మున్నూరుకాపు సమాజ అభివృద్ధి, సంక్షేమానికి విశేష కృషి చేశారని నాయకులు కొనియాడారు. నగర నడిబొడ్డులో మహాసభకు విశాలమైన భవనాన్ని కొనుగోలు చేసి కుల అభివృద్ధికి బలమైన పునాది వేశారని ప్రశంసించారు. సమాజ ఐక్యత, మున్నూరు కాపు బలోపేతం కోసం ఆయన తీసుకున్న చర్యలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.సమాజ సేవనే లక్ష్యంగా తీసుకుని రాజకీయాలకు అతీతంగా మున్నూరుకాపు సమాజ అభ్యున్నతికి గంప చంద్ర మోహన్ నిరంతరం కృషి చేస్తున్నారని నాయకులు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రతి నెల ఆర్థిక సహాయం అందించడం, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి రంగాల్లో చేయూతనివ్వడం ద్వారా అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.సమాజంలో ఐక్యత, ఆత్మగౌరవం పెంపొందించేందుకు ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, యువతకు ప్రేరణగా, పేదలకు భరోసాగా నిలుస్తున్న నాయకత్వం మహాసభను మరింత బలోపేతం చేస్తుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ఆయన నాయకత్వంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు,గడేకర్ల సత్యనారాయణ, ఆవుల సతీష్ కుమార్, బందెల జితేందర్, మణికొండ రమేష్ కుమార్, కొండూరు వినోద్ కుమార్, తిరుపతి శ్రీనివాస్, మడిగల భాస్కరరావు,పల్లె శ్రవణ్,ప్రహ్లాద్ పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలు ఆపాలని కలెక్టరుకు ఫిర్యాదు

వాస్తవం : చిగురుమామిడి

మండలంలోని రామంచ గ్రామ పరిధిలోని మోయతుమ్మెద వాగులో ఎఫ్ టిఎల్ పేరిట ఇసుక తవ్వకాలు ఆపాలని రామంచ గ్రామ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి జిల్లా కలెక్టరుకు మంగళవారం ఫిర్యాదు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు లోయర్ మానేర్ డ్యామ్ సీల్డ్ పూడిక తీసే కార్యక్రమాన్ని చేపట్టి కాంట్రాక్టురుకు అప్పగించిందని కానీ సదర్ కాంట్రాక్టర్ డ్యాం అంతర్భాగంలో సీల్డ్ ఇసుక పూడిక తీయాల్సి ఉండగా తమ గ్రామ శివారు పరిధిలోకి చొచ్చుకొని వచ్చి ఇసుక తవ్వకాలు చేస్తున్నారని ఆ ప్రక్రియ వెంటనే ఆపాలని కోరారు.ఇసుక తవ్వకాలు చేపట్టడం ద్వారా తమ గ్రామ రైతుల వ్యవసాయ బావుల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత మార్చి నెలలో బావుల్లో నీరు మూడు మీటర్ల లోతులో ఉన్నాయని ఏప్రిల్ నెలలో 8 మీటర్ల లోతు వరకు నీటి మట్టం తగ్గిందన్నారు.ఈ అక్రమ

ఇసుక తవ్వకాలతో తాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని వేసవిలో గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.సంబధిత ఇరిగేషన్,రెవెన్యూ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని,తమ గ్రామ పరిధి వాగులోని ఇసుక తవ్వకాలు నిలిపివేయాలన్నారు.

వృద్ధురాలికి చేయూత

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

జనోదయ : వేములవాడ

భీంగల్ వాస్తవ్యురాలు జంబుక రాజలింగు (55) రాజన్న రాజన్న ఆలయానికి వచ్చి అక్కడ ఏడుస్తూ కూర్చున్న ఆమెను హోంగార్డు పద్మ గమనించి ఆవిడ వద్ద నుండి వివరాలు తీసుకుని జంబుక రాజలింగు అనే ఆవిడను వృద్ధాశ్రమానికి పంపించాలని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారికి సమాచారం అందించడంతో ఆవిడను వేములవాడ పట్టణ పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లి వారి అనుమతితో ఓబులాపురం లోని అమ్మ అనాధ శరణాలయనికి పంపించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ఎస్ఐ శ్రీనివాస్, హోంగార్డు పద్మ పాల్గొన్నారు.

పోలీసులా ..అంటే ఎవరు?

చట్టాలు అంటే ఏంటివి ? పగలు స్త్రీ నిర్భయంగా తిరిగినప్పుడే అసలైన స్వాతంత్రం అని బహుశా మహాత్మగాంధీ బ్రతికుంటే అనేవారేమో

జనోదయ : రాజేంద్రనగర్

పోలీసులా అంటే ఎవరు చట్టాలు అంటే ఎట్లా ఉంటాయో తెలియదన్నట్లుగా కొంతమంది పోకిరీలు చేసే వెకిలి చేష్టలు ఉన్నాయని జనాలు మండిపడుతున్నారు. ఎందుకంటే నగరంలో రోజురోజుకు దాడులు, ఘర్షణలు, చైన్స్ స్నాచింగ్లు ఇతరాత్రా నేరాలు పెచ్చిమీరు పోతున్నాయి. బైక్ లపై స్టాంట్లు చేస్తూ మరికొంతమంది రెచ్చిపోయి పోలీసులకే సవాల్ విసురుతున్నారు. ఎందుకంటే వీరిలో ఎవరికి పోలీసులంటే భయం లేదు, సమాజం పట్ల గౌరవం, చట్టాల పట్ల భక్తి లేదు. ఆ ఏముందిలే పట్టుకుంటే కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేస్తారు అనే ధోరణితో పైశాచిక ఆనందం పొందుతూ ప్రవర్తిస్తున్నారు. తాజాగా మణికొండ అల్కాపూర్ టౌన్షిప్ లో అత్యంత వికృతమైన ఘటన వెలుగులోకి వచ్చింది. సాధారణంగా మహిళలపై దాడులు, చైన్స్ స్నాచింగ్లు గురించి వినే ప్రజలకు ఇప్పుడు ఊహించని వింతలు వినాల్సి వస్తుంది. రోడ్డు నెంబర్ నాలు

గు లోని ప్రణతి ఇషా అపార్ట్మెంట్ సమీపంలో తన చిన్నారితో కలిసి స్కూల్ నుండి ఇంటికి తిరిగి వస్తుంది. అదే సమయంలో ఒక టీనేజ్ బాలుడు అత్యంత నీచంగా ప్రవర్తించి ఆమె దుస్తులను పైకి ఎత్తి వికృత చేష్టలకు పాల్పడ్డాడు. అనంతరం అక్కడి నుండి పారిపోయాడు. ఇదంతా అక్కడ ఉన్న సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయింది. మహిళల ఆత్మగౌరవానికి పట్టపగలే భరోసాలేని అత్యంత దయనీయ స్థితిలో మహిళలు నగరంలో బతుకుతున్నారా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి మానసిక రోగులైన పోకిరిలకు తప్పు చేస్తే శిక్షలు ఉంటాయని తెలిసే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజావాణి పేరుకేనా..?

సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్న సిఎంసి యంత్రాంగం

హైడ్రా తరహా చర్యలే పలితాలు ఇస్తున్నాయి అంటున్న ప్రజలు

జనోదయ : శేరిలింగంపల్లి మే 19 :

సైబరాబాద్ పరిధిలోని సిఎంసి (సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్)లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ఈ వేదిక ప్రస్తుతం కేవలం ఫిర్యాదులు స్వీకరించే ప్రక్రియగానే మిగిలిపోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మాదాపూర్, మియాపూర్, శేరిలింగంపల్లి సర్కిళ్లలో ప్రజలు చేస్తున్న ఫిర్యాదులకు సరైన పరిష్కారం దొరకడం లేదని ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు, అనుమతులకు విరుద్ధంగా కొనసాగుతున్న భవనాలు, ఆక్రమణలు, రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య సమస్యలపై ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధికారులు కేవలం నోటీసులు జారీ చేయడానికే పరిమితమవుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. కొన్నిచోట్ల పనులను "నోటీసుల" పేరుతో తాత్కాలికంగా నిలిపివేసి, కొన్ని రోజుల తర్వాత మళ్లీ యథావిధిగా కొనసాగనివ్వడం జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ లేకపోవడం వల్లే సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఫిర్యాదు చేసినా అధికారులు వచ్చి చూస్తారు..నోటీసులు ఇస్తారు... కానీ చివరకు నిర్మాణాలు మళ్లీ కొనసాగుతాయి అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సిఎంసి కమిషనర్ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసిన ప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం మార్పు కనిపించడం లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా అక్రమ నిర్మాణాల విషయంలో కఠిన చర్యలు లేకపోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రజావాణి ద్వారా ఫిర్యాదులు ఇచ్చినా పరిష్కారం కనిపించడం లేదని, కానీ హైడ్రా (హైడ్రా) వంటి ప్రత్యేక సంస్థలు రంగంలోకి దిగినప్పుడు మాత్రం అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు జరుగుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. హైడ్రా తరహాలో ప్రత్యేక అధికారాలు, నేరుగా అమలు చేసే విధానం ఉంటేనే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని అభిప్రాయపడుతున్నారు. నోటీసులు ఇవ్వడం కాదు.. అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. హైడ్రా లాగా వేగంగా స్పందించే విధానం అవసరం అని పలువురు స్థానికులు చెబుతున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదులు పెండింగ్లో పడిపోతుండగా, హైడ్రా తరహా చర్యలలో మాత్రం ఫలితాలు కనిపిస్తున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. సైబరాబాద్ పరిధిలో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు, పరిష్కారం కాని ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి స్వయంగా స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజావాణి వ్యవస్థను మరింత బలోపేతం చేసి, హైడ్రా తరహా ప్రత్యేక అధికారాలను సంబంధిత విభాగాలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదుకు నిర్దిష్ట గడువులో పరిష్కారం చూపే విధంగా వ్యవస్థను మార్చాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజావాణి అంటే ప్రజల సమస్యలకు పరిష్కారం రావాలి.. కానీ ప్రస్తుతం అది కేవలం ఫిర్యాదుల నమోదు కార్యక్రమంగా మారిపోయింది అని పలువురు విమర్శిస్తున్నారు. ప్రజావాణి వంటి ప్రజా సమస్యల పరిష్కార వేదికలు ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఫిర్యాదులు నమోదు చేసిన తర్వాత వాటిపై అమలు దశలో నిర్లక్ష్యం చోటుచేసుకుంటే ప్రజలశ్రీశీ ప్రభుత్వ యంత్రాంగం పై విశ్వాసం తగ్గిపోతుంది. ముఖ్యంగా అక్రమ నిర్మాణాల విషయంలో కఠిన చర్యలు లేకపోవడం వల్ల పట్టణ ప్రణాళిక దెబ్బతినే ప్రమాదం ఉంది. హైడ్రా తరహా సంస్థలు వేగంగా స్పందించి ఫలితాలు చూపుతున్న నేపథ్యంలో, అదే విధమైన అమలు శక్తి ప్రజావాణి వ్యవస్థకూ అవసరమని పట్టణాభివృద్ధి నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఫిర్యాదులపై పారదర్శక చర్యలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, బాధ్యులపై చర్యలు ఉంటేనే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.

బుమ్రాకు విశ్రాంతి

రాహుల్‌కు వైస్ కెప్టెన్సీ
భారత స్క్వాడ్‌లో ముగ్గురు ఐపీఎల్ హీరోలు

అఫ్గనిస్థాన్‌తో ఏకైక టెస్టు కోసం భారత సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు. శుభ్‌మన్ గిల్ సారథిగా 15 మందితో కూడిన బృందాన్ని అజిత్ అగార్కర్ నేతృత్వంలోని కమిటీ ఎంపిక చేసింది. ఊహించినట్టుగానే సీనియర్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చారు. పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్‌లో విఫలమవుతున్న రిషభ్ పంత్‌ను వైస్ కెప్టెన్‌గా తప్పించి.. కేఎల్ రాహుల్‌కు బాధ్యతలు అప్పగించారు. అలానే దేశవాళీలో వికెట్ల వేటతో సెలెక్టర్లకు సవాల్ విసిరిన షమీకి మరోసారి చుక్కెదురైంది.ఐపీఎల్ 19వ సీజన్ అనంతరం భారత జట్టు జూన్ 6న అఫ్గనిస్థాన్‌తో ఏకైక టెస్టు ఆడనుంది. ఛండీగఢ్‌లో జరుగనున్న ఈ టెస్టు కోసం స్వాడ్ ఎంపిక కోసం మంగళవారం అగార్కర్ సారథ్యంలోని సెలెక్టర్ల బృందం, బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా సమావేశం నిర్వహించారు. స్వదేశంలో జరుగబోయే ఈ టెస్టులో ఓపెనర్‌గా యశస్వీ జైస్వాల్, మిడిలార్డర్ బ్యాటర్లుగా పడిక్కల్, సాయి సుదర్శన్‌లకు అవకాశం లభించింది. బుమ్రా గైర్హాజరీలో పేసర్లుగా సిరాజ్, ఐపీఎల్‌లో రాణిస్తున్న ప్రసిధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్ ఎంపికయ్యారు. స్పిన్ యూనిట్‌లో కుల్దీప్ యాదవ్, ఆల్‌రౌండర్‌గా వాషింగ్టన్ సుందర్, పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్ రెడ్డికి స్క్వాడ్‌లో చోటు దక్కింది. అఫ్గనిస్థాన్‌తో టెస్టు ఆడడం ద్వారా ప్రిన్స్, గుర్నూర్, హర్ష్ దూబేలు సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయనున్నారు.వన్డే జట్టులో.. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్‌తో పాటు హార్దిక్ పాండ్యాకు చోటు దక్కింది. అలానే.. ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే, ఇషాన్ కిషన్ ఎంపికయ్యారు. కాబూలీ టీమ్‌తో జూన్ 14 నుంచి భారత జట్టు మూడు వన్డేలు ఆడనుంది. తొలి

వన్డే ధర్మశాలలో, లక్నోలో జూన్ 17న రెండో వన్డే , జూన్ 20న చెన్నైలో మూడో వన్డే నిర్వహించనున్నారు.

భారత టెస్టు స్క్వాడ్ : శుభ్‌మన్ గిల్(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్(వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, రిషబ్ పంత్(వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), పడిక్కల్, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే, ప్రిన్స్ యాదవ్.

భారత వన్డే స్క్వాడ్ : శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే.

వైభవ్ ఊచకోత

చావోరేవో పోరులో వైభవ్ సూర్యవంశీ(93) ఊచకోతకు లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు బలయ్యారు. వైభవ్ విధ్వంసంతో ప్లే ఆఫ్స్ చివరి బెర్తుపై కన్నేసిన రాజస్థాన్ రాయల్స్‌కు కీలకమైన రెండు పాయింట్లు వచ్చాయి. జైపూర్‌లో లక్నో బౌలర్లపై తుఫాన్‌లా విరుచుకుపడిన వైభవ్.. భారీ అర్ధ శతకంతో లక్ష్యాన్ని మంచుముక్కలా కరిగించాడు. యశస్వీ(43) కెప్టెన్ ఇన్నింగ్స్‌కు, జురెల్(53 నాటౌట్) మెరుపులు తోడవ్వగా రాజస్థాన్ అదిరే విజయంతో పంజాబ్ కింగ్స్‌ను వెనక్కి నెట్టి నాలుగో స్థానానికి ఎగబాకింది.ప్లే ఆఫ్స్‌లో నిలవాలంటే గెలవ తప్పని మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ పంజా విసిరింది. హ్యాట్రిక్ ఓటముల నుంచి తేరుకుంటూ అదిరే విజయంతో నాకౌట్ ఆశల్ని సజీవంగా ఉంచుకుంది. లక్నో నిర్దేశించిన 221 పరుగుల భారీ ఛేదనలో ఆశ్చర్యంగా వైభవ్ సూర్యవంశీ(93 38 బంతుల్లో 7 ఫోర్లు, 10 సిక్సర్లు) బదులు ఓపెనర్ యశస్వీ జైస్వాల్(43) చితక్కొట్టాడు. తొలి ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు.. ఆపై మొహ్సిన్ ఓవర్లో సిక్స్, మూడు ఫోర్లతో 19 పరుగులు పిండుకున్నాడు. మొదట్లో టైమింగ్ కుదరక నెమ్మదించిన వైభవ్ పవర్ ప్లే ఆఖరి ఓవర్లో రెండు ఫోర్లు, సిక్సర్ బాదగా రాజస్థాన్ అజేయంగా 71 పరుగులు చేసింది. చెలరేగుతున్న యశస్వీని ఔట్ చేసి ఈ జోడీని ఆకాశ్ విడదీశాడు.లక్నోకు తొలి వికెట్ అందించిన ఆకాశ్‌కు చుక్కలు చూపిస్తూ.. 6, 4, 4, 6, 4 తో 26 రన్స్ రాబట్టి 23 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు వైభవ్. ఆ తర్వాత మరింత ఉతికేసిన చిచ్చరపిడుగు ధ్రువ్ జురెల్(53 నాటౌట్)తో కలిసి లక్ష్యాన్ని కరిగించాడు. 92 పరుగుల వద్ద మొహ్సిన్ పొర పాటుతో రనౌట్ తప్పించుకున్నాడు. కానీ, అదే ఓవర్లో సమద్ చేతికి చిక్కాడు. అప్పటికే రాజస్థాన్ విజయానికి చేరువవ్వగా జురెల్, ఫెరీరా(16 నాటౌట్)లు లాంఛనం పూర్తి చేశారు. ఫెరీరా సిక్సర్‌తో 7 వికెట్ల తేడాతో గెలుపొందిన రాజస్థాన్ ప్లే ఆఫ్స్ పోటీలో నిలిచింది.టాస్ ఓడిన లక్నోకు ఓపెనర్లు మిచెల్ మార్ష్(96), జోష్ ఇంగ్లిస్(60)లు మెరుపు ఆరంభాన్నిచ్చారు. జైపూర్ మైదానంలో ప్రేక్షకులను అలరిస్తూ

రాజస్థాన్ బౌలర్లను బెంబేలెత్తిస్తూ ఇద్దరూ పోటీపడి బౌండరీలు బాదారు. దాంతో, పవర్ ప్లలోనే స్కోర్ 80 దాటింది. పిడుగుల్లే విరుచుకుపడిన ఇంగ్లిస్‌ను బౌల్డ్ చేసిన యశ్ రాజ్ ఎట్టకేలకు ఈ జోడీని విడదీసి రాజస్థాన్‌కు ఉపశనమనమిచ్చాడు.ఇంగ్లిస్ ఔటైనా మార్ష్ జోరు తగ్గించలేదు. రాజస్థాన్ పేలవ ఫీల్డింగ్ కూడా కలిసి రావడంతో.. పూరన్(16), కెప్టెన్ రిషభ్ పంత్(35)లతో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన మార్ష్ స్కోర్ రెండొందలు దాటించాడు. కానీ, ఆర్చర్ వేసిన ఆఖరి ఓవర్లో మార్ష్, పంత్ రనౌటవ్వగా.. అయుశ్ బదొని(0) బౌల్డయ్యాడు. టపటపా మూడు వికెట్లు పడడంతో లక్నో నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది.